## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

కవాడిగూడ, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథాకలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఈ మేరకు మంగళవారం భోలక్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు బాబర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కుండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచరణలో అమలుకాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అందువల్లే బీఆర్ఎస్‌కు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తూ బలపర్చుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని రెండవసారి ముఠా గోపాల్ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, నాయకులు దీన్‌దయాళ్‌రెడ్డి, రెబ్బరామారావు, సయ్యద్ షకీల్, రహీం తదితరులు పాల్గొన్నారు.



భోలక్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొని గంగపుత్ర సంఘం నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 21 : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాబోయే ఎన్నికల్లో మూడవసారి విజయం సాధించి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని బీఆర్ఎస్ ముషీరాబాద్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఠా గోపాల్ మాట్లాడుతూ మత్స్యకారులను సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సంపదను పెంపొందించారని తెలిపారు. నాలుగున్నర లక్షల టన్నుల చేపలను రాష్ట్ర వ్యాప్తంగా ఉత్పత్తి చేస్తూ దేశంలోనే మత్స్య సంపదలో అగ్రగామిగా నిలిచారని అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో మూడెకరాల స్థలం, రూ.3 కోట్లు కేటాయించి గంగపుత్రుల ఆత్మగౌరవాన్ని కాపాడారని అన్నారు. రాష్ట్రంలో గంగపుత్రులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే టికెట్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు కేటాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఫిషరీష్ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, గంగపుత్ర సం ఘం రాష్ట్ర నాయకులు రాంచందర్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింగ్ ప్రసాద్, కరీంనగర్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శివకుమార్ పాల్గొన్నారు.

## మహంకాళి జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మజ బీజేపీకి రాజీనామా

చిక్కడపల్లి,నవంబర్ 21 : ముషీరాబాద్ బీజేపీలో నాయకులు రాజీనామాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆపార్టీ మహంకాళి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కే పద్మజ ఆ పార్టీకి రాజీనామా చేసింది. మంగళవారం చిక్కడపల్లిలోని ఆమె పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ పార్టీలో సరైన గుర్తింపు లేదన్నారు. సోమవారం మాజీ కార్పొరేటర్ అరుణాజయేందర్‌బాబు బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.




## ముఠా గోపాల్‌కు మద్దతుగా ప్రచారం

ముషీరాబాద్/ కవాడిగూడ/ చిక్కడపలి, నవంబర్ 21: బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లలోని బస్తీలు, కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాంనగర్ డివిజన్ మేదరబస్తీ, ఎస్ఆర్‌టీ క్వార్టర్స్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావుల పాటి మోజస్, సీనియర్ నేత డి. శివముదిరాజ్, అడిక్‌మెట్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నేత శ్రీనివాస్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ముషీరాబాద్ డివిజన్‌లోని పలు బస్తీల్లో బీఆర్ఎస్ నాయకులు సోమసుందర్, నర్సింగ్ ప్రసాద్, ఆకుల అరుణ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.

**సంక్షేమ పథకాలే ముఠా గోపాల్‌ను గెలిపిస్తాయి..**

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ నాయకుడు బింగి నవీన్‌కుమార్, సీనియర్ నాయకుడు సంగిశెట్టి జగదీశ్ ధీమా వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ పథకాలు గెలుపునకు దోహదం..**

గాంధీనగర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవానం ముఠా గోపాలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ముఠా గోపాల్ గెలుపునకు దోహదం చేస్తాయని అన్నారు.

